18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 8 అక్టోబర్ 2024
పేజీలు :10

# టిడిపి తీర్థం పుచ్చుకున్న తీగల కృష్ణారెడ్డి

## గతంలో ఎన్టీఆర్ పాలన



## చంద్రబాబు తెస్తాడు : తీగల కృష్ణారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 07):గతంలో ఎన్టీఆర్ పాలన తిరిగి రావాలని చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలు చాలా ఆనందంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మళ్లీ సొంత గూటికి చేరి (టిడిపి ) తీర్థం పుచ్చుకొన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నాడు ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మిగతా 2లో

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



- కడ్తాల్‌లో నూతన తహశీల్దార్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ఎమ్మెల్యే కసిరెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంకలతో కలిసి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు , గీతాకార్మికులకు కాటమయ్య రక్షా కిట్లు అందజేసిన మంత్రి పొంగులేటి





కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 07): ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అన్నివర్గాల అభ్యున్నతిని కాంక్షించి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు రూపొందించి అమలుచేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మాధిరిగా తొందరపాటుతనం కాకుండ సామాన్యుడికి సైతం ఇబ్బందులు లేకుండా రెవెన్యూ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని, పదేళ్ళుగా రైతులు, ప్రజల కష్టాలు, బాధలకు ముగింపు పలికేలా దేశానికి రోల్‌మోడల్‌గా తెలంగాణలో కొత్త రెవెన్యూ చట్టం అమలులోకి తీసుకొస్తామని ఆయన వెల్లడించారు. కడ్తాల్ మండల కేంద్రంలో 1కోటి18లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన తహశీల్ధార్ కార్యాలయ భవనాన్ని సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు, నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ తాజా మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, జిల్లా కలెక్టర్ శశాంక, అధి కారులు, నాయకులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారం భించారు. అదే విధంగా అర్హులైన గీతాకార్మికులకు ప్రభుత్వం మంజూరుచేసిన కాటమయ్య కిట్లు, ఆమనగల్లు, కడ్తాల్ మండలాల పరిధిలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు మంత్రి పొగులేటి పంపిణి చేశారు. మిగతా 2లో

# ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్
- ప్రజావాణికి 115 ఫిర్యాదులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 07)ః జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఇప్పటి వరకు జిల్లాకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ)లింగ్యా నాయక్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశం హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ (రెవిన్యూ), ఇంచార్జ అదనపు కలెక్టర్ సుధీర్ (లోకల్ బాడీ )లతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ.... అధికారులందరూ తమ పరిధిలో ఇప్పటి వరకు ప్రజావాణి లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల ప్రజల నుండి (115) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అందులో రెవెన్యూ శాఖ జిల్లా, విద్యాశాఖ, మున్సిపాలిటీ, ఎంప్లాయిమెంట్, అగ్రికల్చర్, పంచాయతీరాజ్, ఏడి లాండ్ అండ్ సర్వే, నుండి ఒక్కొక్కటి చొప్పున దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్‌డిఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పరిగి మున్సిపల్ కార్యాలయాన్ని విజిట్ చేసిన సిడిఎంఎ గౌతమ్



పరిగి మేజర్ న్యూస్ (అక్టోబర్ 07)ః పరిగి మున్సిపల్ కార్యాలయాన్ని సోమవారం సిడీఎంఎ గౌతమ్ ఐఎఎస్ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి విజిట్ చేశారు. మున్సిపల్ కార్యాలయం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన జంతు జన నియంత్రణ కేంద్రాన్ని సందర్శించారు. డంపింగ్ యార్డ్, జిపిఎ ఆటో ట్యాగింగ్, భువన్ అప్డేట్, పట్టణ పారిశుధ్యం తదితర అంశాల గురించి అధికారులతో అడిగి, పలు సూచనలు ఇవ్వడం చేశారు. ఈ కార్యక్రమంలో ముకుంద అశోక్ కుమార్, కమిషనర్ వెంకటయ్య, మున్సిపల్ అధికారులు డిఈఈ రాకేష్, మేనేజర్ నరేష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ సంపత్ కుమార్, దశరథం, భీమన్న, మెప్మా సిబ్బంది పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

***మొదటిపేజీ తరువాయి...*** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రెవెన్యూ సేవలు పొందడానికి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుతం తెలంగాణలో ఉన్న ఇందిరమ్మ రాజ్యంలో అలాంటిది రాకుండా అందరికి న్యాయం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. రాబోయే కొద్ది రోజుల్లోనే రెవెన్యూశాఖలో మార్పు తెస్తామని గత ప్రభుత్వం ధనిక రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చిందని , వాటిని పూడ్చుకుంటూ ప్రజలు ఇబ్బందులు పడొద్దన్న ఉద్దేశంతో ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు ఇండ్లతో పాటు ఒక్కొక్కటిగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని, రాష్టాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి ఉద్ఘాటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలో వెనుకబాటుకు గురైన కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. నూతనంగా ఏర్పాటుకాబడ్డ కడ్తాల్ మండల కేంద్రంలో 30పడకల ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆర్డీఓ కార్యాలయం, నాలుగు మండలాలకు రెగ్యులర్ సర్వేయర్, నియోజకవర్గ మండలాల విలేకరులకు ఇళ్ల స్థలాలు, ఎన్నో ఏళ్ల నుంచి సాగు చేస్తున్న చిన్నకారు రైతులకు పట్టాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక, పీసీసీ సభ్యుడు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, ఆర్డీఓ అనంతరెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మముదిరాజ్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, తాజా మాజీ జడ్పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి ఏర్పుల జంగయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, తహశీల్దార్ ముంతాజ్ బేగం, ఆమనగల్లు తహశీల్దార్ సి.హెచ్ లలిత, కడ్తాల్ మండల ప్రత్యేక అధికారిని సుజాత, కడ్తాల్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్, ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో మంత్రికి ఘన స్వాగతం

కడ్తాల్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ శశాంకల ఆధ్వర్యంలో అధికారులు, కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హన్మానాయక్, భాస్కర్ రెడ్డి, చేగూరి వెంకటేష్, ఎర్రోళ్ల రాఘవేందర్, వేణు పంతులు, అద్దాల రాములు, బీక్యా నాయక్, బిచ్యా నాయక్, రామకృష్ణ, పోతుగంటి అశోక్, బాల్ రాజ్, మాలే మల్లేష్ గౌడ్, జహంగీర్ అలీ, జహంగీర్ బాబా, యాదగిరి రెడ్డి, లక్పతి నాయక్, లక్ష్మయ్య, రామచంద్ర నాయక్, శంకర్, హీరా నాయక్, చంధోజి, జానీ బాయ్, రాజేందర్, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రాగన్ ఫ్రూట్ రైతుల సమస్యల పరిష్కారంలో చొరవ తీసుకుంటా

## మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి





అబ్దుల్లాపూర్ మెట్,మేజర్ న్యూస్, (అక్టోబర్ 07) : గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన చిలుక మధుసూదన్ రెడ్డిని సోమవారం డ్రాగన్ ఫ్రూట్ రైతుల సమైక్య సభ్యులు బాటసింగారం మార్కెట్ యార్డ్ ఆఫీసులో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు వారి సమస్యలను మధుసూదన్ రెడ్డికి వివరించారు. సానుకూలంగా స్పందించిన మధుసూదన్ రెడ్డి రాష్ట్రంలో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్స్ రైతుల సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ రైతులకు గిట్టుబాటు ధర లభించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డ్రాగన్ ఫ్రూట్ రైతుల సమైక్య జాతీయ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాసరెడ్డి, డ్రాగన్ ఫ్రూట్ రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలి

**- హైదరాబాద్ బీజాపూర్ హైవే నిత్యం రక్త మోడుతుంది - హైదరాబాద్ బీజాపూర్ హైవే ముఖ్యమంత్రి సొంత జిల్లాకు వెళ్లే రహదారి అయినా రోడ్డు విస్తరణలో జాప్యం - ప్రభుత్వాలు మారిన హైవే దుస్థితి మారలేదు - రోడ్డు ప్రమాదంలో అమాయకులు బలవుతున్నారు. ఈ పాప ముమ్మాటికి పాలకులదే - రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాల ఉసురు స్థానిక ఎమ్మెల్యేకు తగులుతుంది - రోడ్డుపై ప్రమాదం జరిగినప్పుడు శతఘాత్రులను ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు అంబులెన్స్ ఎక్కిస్తారు - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**




మొయినాబాద్ మేజర్ న్యూస్ :ఈరోజు సిఐటియు మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో అప్ప జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు సోమవారం మండల పరిధిలోని అజీత్ నగర్ చౌరస్తాలో సిఐటియు నాయకులతో కలిసి హైదరాబాద్ బీజాపూర్ హైవే రోడ్డు పనుల్లో జాప్యం జరుగుతున్నందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలని టెండర్ల ప్రక్రియ పూర్తయిన పనులను ఎందుకు ప్రారంభం కావడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు రోడ్డు విస్తరణ జరగకపోవడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అనేకమంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు హైదరాబాద్ బీజాపూర్ రహదారిపై ప్రమాదాలు జరిగినప్పుడు మంత్రులు ఎమ్మెల్యేలు, ఎంపీలు క్షతగాత్రులను అంబులెన్స్ లో ఎక్కించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అయినా రోడ్డు విస్తరణ పనులు నిర్లక్ష్యం జరిగిందని అన్నారు ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాకు వెళ్లే రహదారి ఇది రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన నాటి నుండి ఇప్పటికీ ఎన్నోసార్లు ఈ రహదారిపై తన సొంత గ్రామానికి వెళ్లారు అయినా రోడ్డు విస్తరణ పనులు విషయంలో ఆయన చరవ తీసుకోకపోవడం సిగ్గు సిగ్గుచేటు అన్నారు హైదరాబాద్ నుండి రాష్ట్రంలోని నలుమూలల రహదారులు విస్తరించారు కానీ హైదరాబాద్ నుండి బీజాపూర్ వెళ్లే రహదారిపై ఇంత వివక్ష చూపడం సరికాదన్నారు గత ప్రభుత్వం ఉన్నప్పుడు రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించారు ఇప్పటివరకు పనుల కొనసాగింపుకు నోచుకోకపోవడం ఈ ప్రాంత ప్రజల దౌర్భాగ్యం అన్నారు ఇక స్థానిక ఎమ్మెల్యే విషయానికి వస్తే మూడు పర్యాయాలుగా ఎమ్మెల్యే పదవి అనుభవిస్తూ ఈ రహదారి మాటే మరిచి ఇదే రహదారిపై ఆయన నిద్ర మత్తులో తిరుగుతుంటాడని ఏ దేవ చేశారు ఎమ్మెల్యేకు ఏమైనా సిద్ధ శుద్ధి ఉంటే ఇప్పటికైనా రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని అన్నారు మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి ప్రస్తుతం ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి దేశం కోసం ధర్మం కోసం అని ప్రగల్బాలు పలికి మీరు హైదరాబాద్ బీజాపూర్ రహదారి పనుల విషయం ఎందుకు మరిచిపోయారని అన్నారు ఇప్పటికైనా మీరు కల్పించుకొని రోడ్డు విస్తరణ పనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేసి వెంటనే పనులు ప్రారంభం కోసం కృషి చేయాలని అన్నారు లేనిపక్షంలో ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేసిన వారు అవుతారని అన్నారు అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో సీఐటీయూ మొయినాబాద్ మండల నాయకులు మహేందర్, చెన్నయ్య,రవీందర్, హైమద్, బాలు, రవి, శ్రీను, నర్సింహా, కృష్ణ పాల్గొన్నారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న తీగల కృష్ణారెడ్డి

***మొదటిపేజీ తరువాయి...*** ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మీడియా వారితో మాట్లాడుతూ... గతంలో ఎన్టీఆర్ పాలన చంద్రబాబు తెస్తాడని విభిన్నమైన ఆలోచనలతో వినూత్న పోకడలతో తెలుగుదేశం పార్టీ ముందుకు వెళుతుందని కృష్ణారెడ్డి అన్నారు. గతంలో హైదరాబాదు నగరంలో క్లీన్ అండ్ గ్రీన్ హైటెక్ సిటీ లాంటి ఎన్నో వినూత్న పథకాలను అమల్లోకి తెచ్చి దేశంలోనే తెలంగాణను అగ్రభాగంలో ఉంచిన ఘనత ఎన్టీఆర్కు దక్కితే అనంతరం అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు మరింత అభివృద్ధిలోకి రాష్ట్రాన్ని తీసుకొని వచ్చాడని చంద్రబాబు నాయుడుకు అండగా ఉండేందుకు తాను తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు తీగల కృష్ణారెడ్డిని పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువా కప్పి ఆయనను అభినందించారు.

# రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల చైర్మన్‌గా ఏలుగంటి మధుసూదన్ రెడ్డి




షాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 09 ) : టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ నియమించిన సందర్భంగా షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ తరపున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన యొక్క నివాసంలో కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీలు కుమ్మరిచెన్నయ్య, అశోక్ ,వెంకట్ రెడ్డి ,మాజీ సర్పంచులు కాజామియా పటేల్,జనార్దన్ రెడ్డి, రవీందర్ నాయక్ ,ఆంజనేయులు, నర్సింలు నాయకులు హరి కిషన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,అత్తిలి శ్రీనివాస్ రెడ్డి ,గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ ,రాములు , మహమ్మద్ అహ్మద్ జానీ, చేవెళ్ల స్వామి, గోపాల్, సంజీవరెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, సత్యనారాయణ, సుభాష్ రెడ్డి, శేఖర్, గౌరీశ్వర్ ,మల్లేష్,టేకులపల్లి రాఘవేంద్ర స్వామి, శ్రీనివాస్, శ్రీరాములు, మాధవ రెడ్డి,మాణిక్యం, రవి, బీరప్ప, నరసింహులు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట పోలీస్ సిఐగా బి.నరహరి




కేశంపేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 7) :కేశంపేట (SHO) స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా (సిఐ )గా బి.నరహరి నియమితులయ్యారు. కేశంపేట మండల కేంద్రానికి నూతనంగా మొదటిసారి సిఐ గా పదవి బాధ్యతలు చేపట్టారు. ఎస్ఐ గా టి. రాజకుమార్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డిని సన్మానించిన కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్, (అక్టోబర్ 07) :గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ని సోమవారం మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, పటోళ్ల మాధవ రెడ్డి లు బాటసింగారం మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## తాండూరులోని ప్రజా వాణికి పద్దెనిమిది దరఖాస్తులు

● దరఖాస్తులు స్వీకరించిన సబ్ కలెక్టర్




ప్రజా వాణిలో ఇస్తున్న అర్జీలు

తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 07)ః వికారాబాద్ జిల్లా తాండూరు టౌన్ లోని సబ్ కలెక్టర్ కార్యాలయం లో సోమవారం నాడు నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమం కు వివిధ సమస్య లపై పద్దెనిమి ది దరఖాస్తు లు వచ్చాయి. ఈ అర్జీలను స్థానిక సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తీసుకున్నారు దరఖాస్తులు ఇచ్చిన వారితో ఆయన మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు ఇందులో ధరణికి సంబంధించి ఆరు ల్యాండ్ అలాట్మెంట్ కోసం ఏడు సర్వే కోసం రెండు మిగిత వాటి కోసం మూడు దరఖాస్తులు ఇచ్చారు. వివిధ సమస్య ల పై వచ్చిన దరఖాస్తు లను ఆయా శాఖ లకు పంపించి వెంటనే పరిస్కారం చేయాలని సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు.

## మృతురాలు కుటుంబానికి భాస్కర్ గౌడ్ ఆర్థిక సాయం




ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్న్యూస్ (అక్టోబర్ 07)ః దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో సంగిని రామమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. అయినాపూర్ మాజీ సర్పంచ్ ఈడిగి యాదమ్మ జ్ఞాపకార్థం అయినాపూర్ గ్రామ సమాజ సేవకులు అయినటువంటి భాస్కర్ గౌడ్, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నల్ల సాయిలు, ఎర్ర రాములు, పొట్ట అంజిలయ్య, సంగిని అంతప్ప, సంగిని రాములు, సంగిని కుమార్, సంగిని కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నవ రాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న డాక్టర్ సంపత్ కుమార్

● డాక్టర్ను సన్మానించిన కమిటీ సభ్యులు



వేడుకల్లో పాల్గొన్నా డాక్టర్ సంపత్

తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 07)ః
తాండూరు పట్టణంలో దుర్గా మాత నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే సోమవారం నాడు టౌన్లోని బసవన్న కట్ట దగ్గర నిర్వహించే వేడుకల్లో తాండూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు బీవిజీ పౌండేషన్ చెర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు డాక్టర్ సంపత్ కుమార్ పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ ను ఉత్సవ కమిటీ ప్రతినిధులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రవి, శాంతు, తదితరులు పాల్గొన్నారు.

## పలు డివిజన్లో బిటి రోడ్డు పనులను ప్రారంభించిన మేయర్






బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 07): బడంగ్పేట్ పలు డివిజన్లో శ్రీవిద్య టౌన్షిప్, సుల్తాన్పూర్ టౌన్షిప్ కాలనీలలో బీటీ రోడ్ల నిర్మాణ పనులను కార్పొరేషన్ పారిజాత ప్రారంభించారు.మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో గల 31 డివిజన్ శ్రీవిద్య టౌన్షిప్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను అదేవిధంగా 13వ డివిజన్ సుల్తాన్పూర్ టౌన్షిప్ కాలనీలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ నేనావత్ బాలు నాయక్, నాయకులు గంగుల ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సమరసింహారెడ్డి, వినీల్ గౌడ్, మాజీ సర్పంచ్ బోర్ర జగన్ రెడ్డి, రాళ్ల గూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, కాలనీవాసులు వెంకట్రావు, రంగన్న, గోపాల్ నాయక్, భాస్కర్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## మజీద్ పూర్ జడ్.పిహెచ్ఎస్లో యూత్ ఫర్ సేవ కార్యక్రమం నిర్వహణ






అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్,(అక్టోబర్ 07) : మజీద్పూర్ ప్రభుత్వ పాఠశాలలో యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. సమాజ దేవాలయాలు అయిన ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను మార్చేందుకు యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ కార్పొరేట్ కంపెనీల సహకారంతో ముందుకు వచ్చి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ప్రభుత్వ పాఠశాల తరగతి గదులలో విద్యార్థుల సబ్జెక్ట్కు సంబంధించిన చిత్రపటాలను గోడలపై వేయిస్తే పిల్లల నాలెడ్జ్ పెరుగుతుందనే ఉదేశంతో ముందుకు వచ్చిందన్నారు. అందులో బాగంగా అబ్దుల్లాపూర్మెట్టు (మం.) మజీద్పూర్ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు గల గదులన్నింటిలోను మరియు వరండాలో చిత్రపటాలను 35 మంది సాఫ్ట్వేర్ ఇంజనీర్లు వేయడం జరిగింది.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా ప్రతినిధులు అరవింద్ (హైదరాబాద్ చాప్టర్ మేనేజర్), ప్రదీప్ ?(కార్పొరేట్ వాలంటీర్ కోఆర్డినేటర్), చరణ్ (లోకల్ వాలంటీర్ కోఆర్డినేటర్)... కార్పొరేట్ కంపెనీల టీం లీడర్స్ సౌరబ్, గౌరవ్, 35 మంది సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, పాఠశాల ప్రధానోపాద్యాయులు విజయ్ భాస్కర్రెడ్డి, నవీన్ (ఉపాధ్యాయులు), శ్రీనివాస్ నాయక్ (స్పోర్ట్స్ టీచర్) తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన డాక్టర్ సంపత్ కుమార్

● బివిజి ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందజేత



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

పెద్దెముల్, మేజర్న్యూస్ (అక్టోబర్ 07)ః పెద్దెముల్ మండల పరిధిలోని హన్మాపూర్ గ్రామానికి చెందిన బి. అంతమ్మ మృతి చెందడంతో తాండూరుకు చెందిన డాక్టర్ సంపత్ కుమార్ సోమవారం నాడు వారి కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆర్థిక సహాయం చేయడంలో ఎప్పుడు ముందు ఉండే డాక్టర్ సంపత్ ముందుకు వచ్చి వారి టీమ్ ద్వారా అంతమ్మ కుమారులైన యాదప్ప,అంజిలప్ప లకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పంజుగుల రాంచందర్, లొంకా నర్సిములు,లొంకా రాములు,లొంకా వెంకట్,లొంకా శ్రీనివాస్, పంజుగుల గోపాల్, పంజుగుల శ్రీనివాస్,మ్యాతరి రవి,తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



చౌడాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 07)ః చౌడాపూర్ మండల కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు చేవ్వ రమేష్ వాళ్ళ అమ్మ చేవ్వ రాములమ్మ అనారోగ్యంతో శనివారం మరణించారు. ఈ విషయం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డికి తెలపడంతో తాను శనివారం అందుబా టులో లేకపోవడంతో సోమవారం రోజు మహేష్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ రాందాస్ నాయక్, పిరంపల్లి రాజు, మఠం రాజశేఖర్, శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయ కులు పాల నర్సిములు, పెంటయ్య, రాములు, కృష్ణయ్య, చౌడపూర్ మండల సోషల్ మీడియా ఇంచార్జి పరిగి అశోక్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, దాసు, శ్రీను, ప్రభు, ఆంజ నేయులు,తదితరులు పాల్గొన్నారు.

## పిడి హన్మంతు మృతి బాధాకరం

● కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి




బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న శరత్ రెడ్డి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 07)ః
కుల్కచర్ల మండలానికి చెందిన పిడి హన్మంతు మృతి బాధాకరమని కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి అన్నారు. పరిగి మండలంలోని జాఫర్ పల్లి మోడల్ స్కూల్లో ఫిజికల్ డైరెక్టర్గా విధులు నిర్వహిస్తున్న హన్మంతు ఆదివారం రాత్రి హార్ట్ ఎటాక్ తో మరణించారు. విషయం తెలుసుకున్న శరత్ కుమార్ రెడ్డి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులను దేశవాళి క్రీడల్లో రాణించేందుకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, స్థానిక నాయకులు లక్ష్మణ్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

## -దుర్గామాతకు పూజలు చేసిన ఎమ్మెల్యే



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 7) : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల రచ్చబండ వద్ద నెలకొల్పిన దుర్గామాత అమ్మవారికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలన్నారు. దైవభక్తిని కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు ప్రేమభావాలతో కలిసిమెలిసి ఉండాలన్నారు. సమాజం సన్మార్గంలో పయనిస్తుందన్నారు. అదేవిధంగా అమ్మవారికి ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేళలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం అమ్మవారు మహాచండిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి భక్తులు, మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటున్నారు. మండపం వద్ద దండు మల్లమ్మ, పెంటయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## ★దుర్గామాత పూజలో పాల్గొన్న పట్లోళ్ల కార్తీక్ రెడ్డి


జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 07):తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పండుగయిన దసరా నవరాత్రుల సందర్భంగా దుర్గామాత అమ్మవారి పూజలు ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో తుల్జా భవాని మాత దేవాలయంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మ వారును , అదేవిధంగా యంగ్ ఇండియన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి. అనంతరం మండపంలోని కమిటీ సభ్యులు కార్తీక్ రెడ్డిని శాలువాతో సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ. దసరా శరన్నవరాత్రుల సమయంలో తుల్జా భవానీ అమ్మవారి దివ్య దర్శనం చేసుకోవడం ఎంతో అదృష్టం అని,ప్రజలు అమ్మవారి దయవలన సుఖశాంతులతో, సిరి సంపదలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో



జల్ పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్, 19వ వార్డ్ కౌన్సిలర్ పల్లపు శంకర్, యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్, నాగేష్ ముదిరాజ్, గుండు నర్సింగ్, మారుతి, కర్నాటి పద్మ, వెంకటేశ్, రాము యాదవ్, రఘు యాదవ్, కుమార్, అరుణ,సురేష్, శ్రీనాథ్, రాజు,జగదీష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాడ్గుల తహసీల్దార్ కార్యాలయానికి నూతన భవనాన్ని మంజూరు చేయాలి

## ★రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బికెఆర్, మాజీ జడ్‌పిటిసి జి.పి.ఆర్‌ల వినతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 07): మండల వ్యవస్థ ఏర్పాటు సమయంలో నిర్మించిన మాడ్గుల తహసీల్దార్ కార్యాలయ భవనం శిధిలావస్థకు చేరి కార్యాయల ఆధికారులు, ఉద్యోగులతో పాటు రెవెన్యూ సేవలకు కార్యాలయానికి వస్తున్న మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాడ్గుల తాజా మాజీ జడ్‌పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. గత కొన్నేండ్ల కిందట నిర్మించిన ఈ కార్యాలయ భవనం గదుల పైకప్పు పెచ్చులూడి, కొన్ని గదులకు పగుళ్ళు ఏర్పడి గదుల్లోకి వర్షపు నీరు చేరి రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది తరుచూ విద్యుద్ఘాతానికి గురవుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ మేరకు శిధిలావస్థకు చేరిన మాడ్గుల తహసీల్దార్ కార్యాలయానికి నూతన భవనం మంజూరుచేయాలని కోరుతూ కడ్తాల్ మండల కేంద్రంలో సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డిలతో కలిసి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు బి.కె.ఆర్, జి.పి.ఆర్‌లు వివరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ నూతన భవన మంజూరుతో పాటు మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తేగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, తాజా మాజీ జడ్‌పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డిలు వివరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాముదిరాజ్, నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉన్నట్లు వారు తెలిపారు.

# వృత్తి నైపుణ్య కోర్సులతో జీవితాన్ని మలుకోవచ్చు : మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ విష్ణు ప్రియ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 06): వృత్తి నైపుణ్య కోర్సుల ద్వారా విద్యార్థులు భవిష్యత్‌లో తమ జీవితాలను మలుచుకోచ్చని ప్రిన్సిపల్ విష్ణు ప్రియ అన్నారు. కందుకూరు మండలంలోని నేదునూరు ఆదర్శ కళాశాల ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులు వృత్తి విద్యలో భాగంగా సోమవారం ఐటి విద్యార్థులు కందుకూరులోని సీఎస్‌సీ కేంద్రం ఇంటర్న్ షిప్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మట్లాడుతూ.... విద్యార్థులు తమ తరగతి గదిలోని పరిజ్ఞానం కొరకు ఇంటర్న్ షిప్‌లు వాస్తవ ప్రపంచ పరిస్థితులకు వర్తింప చేయడానికి దోహదపడుతాయన్నారు. మండలంలోని నేదునూరులో సాయి గణేష్ బోటెక్‌లో అప్పెరల్ కోర్సు విద్యార్థులు 10 కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. వృత్తి నైపుణ్యం ద్వారా కెరీర్‌లో అభివృద్ధితో పాటు నూతన అన్వేషణతో పాటు నైపుణ్యాలు మెరుగవుతాయన్నారు. కార్యక్రమంలో వృత్తి విద్యా ఉపాధ్యాయులు నరేందర్, నాగమణి పాల్గొన్నారు.



# పేదవారికి సిఎం. రిలీఫ్ చెక్కులు పంపిణీ



మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 07): సిఎం. రిలీఫ్ పండ్‌తో ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. సోమవారం మణికొండ మున్సిపల్‌లో చిత్రపురి కాలనీ, పుప్పాలగూడ వాసులకు అనారోగ్యం నిమిత్తం ఆసుపత్రి ఖర్చులకు ధరఖాస్తు పెట్టుకొగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ భాదితులు సత్యనారాయణకు 42,000 రూపాయలు, లలితకు 60వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ కౌన్సిలర్ కె. రామక్రిష్ణారెడ్డి, మాజీ ఎంపిపి తలారీ రమేష్, మణికొండ మాజీ సర్పంచ్ జైహిందరావు, నాయకులు ఏర్పులకుమార్, జి. శ్రవణ్, ఆరిఫ్ పాల్గొన్నారు.

# మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

## లింగంపల్లి మాజీ సర్పంచ్ నూతనగంటి సదానందం



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 07) : దసరా కానుకగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని లింగంపల్లి మాజీ సర్పంచ్, పూసల సంఘం జిల్లా అధ్యక్షులు నూతనగంటి సదానందం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి రాష్ట్రంలో మంత్రి పదవి రాక దాదాపు 40 సంవత్సరాలు అవుతుందని, అప్పటి నుండి ఇప్పటి వరకు ఈ ప్రాంతానికి మంత్రిర్గంలో చోటు దక్కలేదన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రామోజీ ఫిలిం సిటీ, నియోజకవర్గానికి అతి సమీపాన రాచకొండ గుట్టలు, మరిన్ని పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో పార్మాసిటీ, ఐటీ కంపెనీలు, బీడీఎల్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్నవి. ఈ ప్రాంతాన్ని గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా వచ్చే మత్రివర్గ విస్తరణలో ఈ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అధిక నిధులు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. నియోజకవర్గంలో పారిశ్రామిక రంగం, రియల్ ఎస్టేట్‌తో పాటు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసుకోవాలంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే నాయకుడు ఒకరు కావాలి అందువలన రానున్న వచ్చే మంత్రివర్గంలో ఈ ప్రాంతానికి అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

## బీజేపీ నాయకులు అందెల శ్రీరాములు యాదవ్


### తుక్కుగూడాలో ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ 2024 చాంపియన్ షిప్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోంబరు07): క్రీడాలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. సోమవారం తుక్కగూడ మున్సిపాలిటీలో రంగారెడ్డి జిల్లా ఇంటర్ రోటర్ స్కేటింగ్ 2024 చాంఫియన్ షిప్ కార్యక్రమాని ప్రార ంభించారు. అనంతరం స్కేటింగ్ లో పాల్గొన్న చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.... గెలుపు ఓటములు సహజం అని ఈరోజు ఓడిపోయిన వారు రేపు మరింత బలంగా కోలుకోని విజేతలుగా నిలవాలని కోరారు. అలాగే తెలంగాణ క్రీడాకారులు జాతీయస్థాయిలో మెరుగైన ప్రతిభను కనబరిచాలని తెలిపారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు శ్రీరాములు యాదవ్ మెడల్స్ తో సత్కరించారు. స్కేటింగ్ పోటీల్లో పాల్గొన్న చిన్నారులందరికీ మరియు తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ సభ్యులందరికీ అభినందనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ శివ కుమార్, రాజమౌని రాజు, జపాల సుధాకర్, బరిగల రాజు గౌడ్, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు నిధుల కొరత

● 7 నెలలు నుంచి ప్రత్యేక అధికారుల పాలన
● అప్పులు చేసి పనులు చేయిస్తున్న పంచాయితీ కార్యదర్శులు ● బిల్లు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు




నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 07)ః గ్రామ పంచాయతీలలో నిధులు లేక పాలన ఇబ్బందుల్లో పడింది. గత ఫిబ్రవరి నుంచి పంచాయతీలలో పాలకవర్గాల కాలపరిమితి పూర్తయి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో కేంద్ర నిధులు నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు ఇవ్వకపోవడంతో పంచాయతీలలో చిన్నపాటి బల్బులు వేయాలన్న పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్న కార్యదర్శులు సొంతంగా డబ్బులు పెట్టుకోవాల్సి పరిస్థితి నెలకొంది. 7నెలలుగా ఒక్కో కార్యదర్శి పంచాయతీ సామర్థ్యాన్ని బట్టి లక్ష నుంచి మూడు లక్షల వరకు వేచిస్తున్నారు. చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో మండలంలో 32 గ్రామపంచాయతీ కార్యదర్శులు 7 నెలలుగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుంది.

**ఆగిన ఆర్థిక సంఘం నిధులుః**

పంచాయతీ పాలకవర్గాల కాల పరిమితి ఫిబ్రవరి 2తో పూర్తయింది. అయితే గత అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచి ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు మంజూరుకు చొరవ చూపలేదు. కేంద్ర నిధులు రావాలంటే గ్రామపంచాయతీలకు పాలక వర్గాల ఉండాలి. ఆరు మాసాల నుంచి ప్రత్యేక అధికారుల పాలన కారణంగా రెండు ప్రభుత్వాల ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు.

**సొంత డబ్బులతో పారిశుద్ధ్య పనులు**

గతపాలనలో సర్పంచులు ఉన్నప్పుడు నిధులు రాకుండా సొంతంగా డబ్బులు చెల్లించి పారిశుద్ధ్యం వీధి దీపాలు ఇతర పనులు చేయించేవారు. కానీ ప్రత్యేక అధికారుల పాలన రావడంతో కార్యదర్శులే ఆయా పనులకు సొంతంగా డబ్బు ఖర్చు చేయవలసి వస్తుంది. బిల్లులో రాకపోవడంతో కార్యదర్శిలు ఆర్థిక ఇబ్బందులలో కొట్టుమిట్టాడుతున్నారు.

**సర్పంచులది అదే పరిస్థితిః**

గత పాలకవర్గానికి సంబంధించిన సర్పంచులు అప్పటి ప్రభుత్వం చేపట్టిన వైకుంఠధామాలు డంపింగ్ యార్డ్స్, హరితహారం మొక్కలు క్రీడా ప్రాంగణాలు తదితరుల పనులు చేపట్టారు. వాటి బిల్లులు సక్రమంగా రావడం లేదని కాంట్రాక్టర్లు రాని చోట సర్పంచులే సొంతంగా పనులు చేయించారు. చాలామంది సర్పంచులు రెండు లక్షల నుంచి పది లక్షల వరకు ఖర్చు పెట్టారు. ఆ బిల్లులు కూడా ఇప్పటికీ వరకు రాలేదని వాపోతున్నారు.

**అన్ని సమస్యలేః నర్సిములు (లింగంపల్లి)**



ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు ఎక్కువయ్యాయి. వీధి దీపాల మరమ్మతులు చేయించకుండా ఒక్క స్తంభాన్ని వదిలి మరొక స్తంభానికి వేస్తున్నారు. గ్రామంలో పిచ్చిమొక్కలు పెరిగి విషసర్పాలు తిరుగుతున్నాయి. దోమల నివారణకు మందులు పిచికారీ చేయడం లేదు. ఇదేంటనే అధికారులను అడిగితే నిధుల కొరత ఉందని చెబుతున్నారు.

**పట్టించుకోవడం లేదుః సుదర్శన్ (యత్రాజ్‌పల్లి)**



ప్రత్యేక అధికార పాలనలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదు. మా వార్డులో మిషన్ భగీరథ పైపు లీకేజ్ కావడంతో వాటర్ కలుషితంతో వస్తున్నాయి. వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. చెత్త సేకరణ లేదు దోమల నివారణకు మందులు పిచికారి చేయడం లేదు.

**బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి**
**ః మమ్‌దాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ భర్త శ్రీనివాస్**



గ్రామ అభివృద్ధికి ఐదేళ్లలో 20 లక్షలు నిధులు ఖర్చు చేశా. ఈ నిధులకు డ్రైనేజి నిర్మాణము రహదారుల ఏర్పాటు క్రీడా ప్రాంగణము స్మశానయ్య వాటిక మరమ్మతులు, విద్యుత్ బిల్లులో చెల్లింపునకు వినియోగించాను బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

**అవస్థలు పడుతున్నాం**
**ఃకేశపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి**



గ్రామంలో అభివృద్ధి కోసం అప్పు చేసి ఖర్చు చేశాము. డబ్బుతో డ్రైనేజీలు సిసి రోడ్లు కు ఖర్చు చేశా పదవి కాలం ముగిసి 7 నెలలు కావస్తున్న పెండింగ్ బిల్లులు రావడం లేదు.

## బాపూజినగర్ నూతన కమిటీ ఎన్నిక

● అధ్యక్షుడిగా బాల్ల వెంకటేష్, ప్రధాణ కార్యదర్శిగా రాజయ్య ఎన్నిక



మేడిపల్లి బాపూజనగర్‌లో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ

మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 07)ః మేడిపల్లి బాపూజి నగర్ నూతన అధ్యక్షుడిగా బాల్ల వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 2వ డివిజన్ పరిధిలోని బాపూజి నగర్ అసోషియేషన్ కార్యాలయంలో సోమవారం నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించగా ఏకగ్రీవంగా ఎన్నుకోగా అధ్యకుడిగా బాల్ల వెంకటేష్.ప్రదాణ కార్యదర్శిగా రాజయ్య, కోశాధికారి కన్న ఉప్పలయ్య, ఉపాధ్యక్షుడు బండారు కిష్టయ్య. సంయుక్త కార్యదర్శులు బండారు యాదమ్మ. సలహాదారులుగా స్యామల సాయిలు, వెంకటయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం పూర్తి కార్యవర్గాన్ని ప్రటించారు. ఈకార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వీరాంజనేయ స్వామి ఆలయానికి వంట పాత్రల బహుకరణ




మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయానికి వంట పాత్రలు అందజేసిన లైన్స్ క్లబ్ సభ్యులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 07)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేడిపల్లి శ్రీవీరాంజనేయ స్వామి ఆలయానికి లావణ్య సోమవారం గుడి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి వంట పాత్రలను అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాథం గౌడ్, మెంబర్ మరియాల అశోక్ పల్లె బాల్ రాజ్ గౌడ్ .సంకూరి మహేందర్. దుర్గా, లావణ్య,బద్దం రవీందర్ రెడ్డి, శారథ గౌడ్,చందన సందిత పావని, అంజమ్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి

● జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి
● ప్రజావాణికి ప్రజల నుంచి 60 ఫిర్యాదులు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న దృశ్యం.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 07)ః సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (60) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి మరియు జిల్లా రెవిన్యూ అధికారి హరిప్రియకి విన్నవిస్తూ.. అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## గోధుమకుంటలో విజయవంతంగా భాజాపా సభ్యత్వ నమోదు



గోధుమకుంటలో సభ్యత్వ నమోదు కార్యక్రమం.

కీసర,మేజర్‌న్యూస్ఃగోధుకుంటలో భాజాపా సభ్యత్వాల నమోదు కార్యక్రమం గోల కురుమల సంఘం అద్వర్యంలో విజయవంతమైంది. ఓబీసీ మోర్చా మేడ్చల్ రూరల్ జిల్లా ఆధ్వర్యంలో గొర్ల కాపరుల సెల్ కన్వీనర్ చీర సురేష్ కుర్మ నేతృత్వంలో మెంబర్ షిప్ కార్యక్రమం సోమవారం గోధుమ కుంట గొర్రెల ఫాం దగ్గర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కురుమ కులస్థులందరి భాగస్వామ్యం చేస్తునామన్నారు. మేడ్చల్ రూరల జిల్లా వ్యాప్తంగా కురుమలు అత్యధిక సంఖ్యలో ఉన్నారని వారిని ఐఖ్యం చేసే క్రమంలోనూ సభ్యత్వాల నమోదు ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు మహేందర్ యాదవ్, భోగారం మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకటరెడ్డి, ఓబీసీ మోర్చా గొర్ల కాపరుల సెల్ రాష్ట్ర కో కన్వీనర్ గొంగళ్ల రాజా రమేష్ కుర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోంగళ్ళ మహేశ్ కుర్మ, జిల్లా ఇన్చార్జి గుండ్ల ఆంజనేయులు గౌడ్, మండల బీజేపి ప్రధాన కార్యదర్శి కోల బాలరాజు యాదవ్, సామల సంతోష్ రెడ్డి, పవన్ గౌడ్, సామల ప్రేమ్ నాథ్ రెడ్డి, సామల హరీష్ రెడ్డి, చీర బాళేశ్ కూర్మ, సోమని ప్రసాద్, వంగేటి ముత్యం రెడ్డి, కర్రె శ్రీశైలం, బండి మల్లేష్ గౌడ్‌లు పాల్గొన్నారు.

## ప్రజావాణి పిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

● పిర్యాదులను స్వీకరించిన మేయర్ అమర్ సింగ్




ప్రజావాణిలో విజ్ఞప్తులను స్వీకరిస్తున్న మేయర్ అమర్ సింగ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 07)ః
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి పిర్యాదులు వినతి పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 09 ధరఖాస్తులు అందాయని మున్సిపల్ అధికారులు తెలిపారు. ప్రజావాణిలో ప్రజలనుండి అందే అర్జీలను సత్వరమే పరిష్కరించడమే ధ్యేయంగా అధికారులు దృష్టి సారించి పని చేయాలని మేయర్ అమర్ సింగ్ అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రితేశ్వర్ రావు, డిప్యూటీ ఇంజనీర్ జి. సాయినాథ్ గౌడ్.టిపిఓ సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలోపే ఎంపిడిఓ, మహిళా భవనాలు ప్రారంభించాలి



**– కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్**

కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 07): తహసీల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటికి స్వాగతిస్తున్నాం కానీ స్థానిక ఎన్నికలలోపే కడ్తాల్ మండల మండల పరిషత్, మహిళా భవన్ కార్యాలయాల పనులు త్వరితగతిన పూర్తి చేసి వాటిని కూడా ప్రారంభించాలని కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా మినరల్ ఫండ్ నుండి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో జిల్లా పరిషత్ సభ్యులుగా తాను ఒక కోటి 18 లక్షల రూపాయలతో తహసిల్దార్ కార్యాలయానికి భూమిపూజ చేసి, నిర్మాణ పనులు పూర్తి చేయించినట్లు తెలిపారు. అదేవిధంగా గత ప్రభుత్వ హాయంలో కడ్తాల్ మండల కేంద్రంలో నూతన ఎంపీడీవో కార్యాలయం నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ సహకారంతో 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, దానితోపాటు కడ్తాల్ మండల కేంద్రంలో మహిళా భవనానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయానికి మరో కోటి రూపాయలు కేటాయించి, మహిళా భవనానికి అధనంగా 30 లక్షల రూపాయలు కేటాయించి త్వరితగతిన పనులు పూర్తి చేసి స్థానిక ఎన్నికల్లో లోపే వాటిని ప్రారంభించాలని దశరథ్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, కర్కల్‌పహాడ్ తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు పాత్లావత్ లచ్చిరాంనాయక్, బిఆర్ఎస్ నాయకులు వీరయ్య, రామకృష్ణ, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ వార్డు సభ్యులు మహేష్ లక్ష్మణ్, బిఆర్ఎస్ కడ్తాల్ నాయకులు సిహెచ్ మహేష్, భీక్య నాయక్, శ్రీకాంత్, జగన్, వెంకటేష్ , రాజు, మహేష్ , గణేష్ , బాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యతనివ్వాలి

**– లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నేత పాపిశెట్టి రాము**





ఆమనగల్లు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 07):మట్టిలో మాణిక్యాల్లా ప్రతిభ ఉండి సముచిత గుర్తింపుకునోచుకోని గ్రామీణ క్రీడాకారుల అభ్యున్నతికి పాలక ప్రభుత్వాలు ప్రాధాన్యతనివ్వాలని ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నేత పాపిశెట్టి రాము కోరారు. క్రీడాపోటీలతో స్నేహభావం పెంపుతో పాటు దేహధారుడ్యం, మానసికోల్లాసం సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు.పట్టణ సమీపంలోని అయ్యప్పకొండ వద్ద ఆమనగల్లు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆమనగల్లు ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను సోమవారం ఎక్సైజ్ సీ.ఐ బద్యనాథ్ చౌహన్, ఎస్.ఐ వెంకటేష్‌లతో కలిసి పాపిశెట్టి రాము జ్యోతి ప్రజ్వళన చేసి లాంఛనంగా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎందరో ప్రతిభగల క్రీడాకారులు ఉన్నప్పటికి వారికి సరైన అవకాశాలు లేక తమలోని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించలేకపోతున్నారని పేర్కొన్నారు. ప్రతిభకలిగిన క్రీడాకారులందరు గ్రామాలలో నిర్వహించే టోర్నమెంట్‌లను వినియోగించుకొని తమలోని ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయస్థాయిలకు ఎదగాలని పాపిశెట్టి రాము సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, ఆర్గనైజేషన్ సభ్యులు టిల్లు యాదవ్, శివ సూర్య, కొమ్ము ప్రసాద్, సైదులు, గణేష్, నరేష్, అశోక్, గోపి , నాయకులు కృష్ణ నాయక్, ఒగ్గు మహేష్, దేవేందర్, భాస్కర్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మక శ్రీ కృష్ణ దేవాలయ పునర్నిర్మాణంలో పాల్గొన్న కార్పొరేటర్ లంకల నిఖిలా సంగారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 07) : ఆ కృష్ణ పరమాత్ముడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ లంకల నిఖిలా సంగారెడ్డి అన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ కృష్ణ దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా గాలి గోపురాల గడప పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దంపతులతో పాటు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులు మాట్లాడుతూ.. 700 సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ దేవాలయ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ మేరకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చందనా చెరువు కట్టపై విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**★ తెలంగాణ రాబిన్హుడ్ పిలవబడే పండగల సాయన్న విగ్రహం**



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 07): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల చందన చెరువు కట్టపై పండుగల సాయన్న విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 36వ డివిజన్ కార్పొరేటర్ యెడ్ల మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాబిన్హుడ్గా పిలవబడే పండుగ సాయన్న విగ్రహావిష్కరణ కొరకు భూమి పూజ చేయడం జరిగింది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మేయర్, స్థానిక కార్పొరేటర్ పోరేటి పద్మ భాస్కర్ రెడ్డి, ఆర్కల భూపాల్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, సిద్ధల బీరప్ప, రాజు ముదిరాజు, గ రాంచందర్, గడ్డమీది లక్ష్మణ్ ముదిరాజ్, మున్సిపల్ కార్పొరేషన్ ముదిరాజ్ మహాసభ ప్రెసిడెంట్ పోలవరం శివశంకర్ ముదిరాజ్, యాదగిరి సుదర్శన్ రాజు, జిల్లెల గూడ మహాసభ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్, ముదిరాజ్ యువకులు శ్రీకాంత్, నరసింహ, ముత్తయ్య, కృష్ణా, రాఘవేందర్, మిగతా సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విగ్రహావిష్కరణకు శంకుస్థాపన చేశారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 7) ః విద్యుత్ షాక తగిలి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మండల పరిధిలోని తల్లారం అనుబంధ గ్రామం దుద్దాగు గ్రామానికి గూడెం శ్రీనివాస్(40) న్యాలట గ్రామ శివారులో సాంచూరీ ఫాంహౌస్‌లో మూడు సంవత్సరాలుగా ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం ఎప్పటి మాదిరిగాన విధులకు వెళ్లాడు. ఎలక్ట్రిక్ వర్క్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి పడిపోయాడు. వెంటనే అక్కడి సిబ్బంది చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్ష చేసినప్పటికే మృతి చెందాడని తెలిపారు. భార్య శ్యామల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి

**★దుర్గామాత ఆయుధ పూజలో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ అధికార ప్రతినిధి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 07):ప్రతి హిందువు మన సాంస్కృతి సంప్రదాయాలు తోపాటు పండుగలను ఘనంగా జరుపుకుంటూ సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్ సూచించారు. దుర్గ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో యంగ్ ఇండియన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపంలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ విభాగ్ సహ కార్యదర్శి దాసోజీ పాండు చారి, విశ్వహిందూ పరిషత్ విభాగ్ ప్రచారక్ సంఘటన మంత్రి సాయిరామ్, ఆర్య నగర్ జిల్లా అధ్యక్షులు విశాల్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి విశాల్ సునార్కర్, ఆర్ఎస్ఎస్ చార్మినార్ బాగ్ సహ కార్యవగ్ వెంకటేష్, జిల్లా సహ కార్యదర్శి లాల్ శ్రీకాంత్, గోరక్ష ప్రెసిడెంట్ దీపక్ యాదవ్, బజరంగ్ దళ్ ప్రెసిడెంట్ పవన్ కుమార్, కాటేదాన్ ప్రఖండ పీహె చ్ పి కార్యదర్శి విజయ్ శర్మ, పంచముఖి హనుమాన్ వ్యాయామశాల కమిటీ సభ్యులతో కలిసి మూడవరోజు దుర్గామాత పూజా కార్యక్రమం, ఆయుధ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. శ్రీరామ కాలనీ యంగ్ ఇండియన్స్ ఆధ్వర్యంలో ఎంతో చక్కగా నెలకొల్పిన దుర్గామాత అమ్మవారి పూజలో పాల్గొ నడం సంతోషకరమన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సంతోషంగా ఉండా లని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ విభాగ్ సభ్యులు, యంగ్ ఇండియన్ యూత్ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.


## గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 07): గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో సరితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాల్‌రాజ్ మాట్లాడుతూ... గత మూడు రోజులు క్రితం ధర్నా చేయగా ఎంపీడీవోకు వినతి అందజేయగా 10 రోజుల తర్వాత మాస్కులు,సబ్బులు అందజేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మూడు రోజులు కావస్తున్న ఇప్పటి వరకు సిబ్బందికి గుర్తింపు కార్డులు,దుస్తులు ఇవ్వలేదన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కారోబార్‌లు బాల్‌రాజ్ గౌడ్, మాదవ్, వాటర్ మెన్లు జంగయ్య, పాండు, బాలయ్య, స్వీపర్లు యాదమ్మ, బాలమ్మ, సుగుణమ్మ, పద్మ, రాణి, నర్సమ్మ, పెంటమ్మ, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితత్రిపుర సుందరిదేవి అలంకారముగా భక్తులకు దర్శనం





మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోంబరు 07): దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీలలితత్రిపుర సుందరిదేవి అలంకారముతో భక్తులకు దర్శనం ఇచ్చిరు. సోమవారం ఉదయం సుప్రభాత సేవ, పంచామృత అభిషే కము, సహస్రనామార్చన,శ్రీ సూక్త హోమాం మంత్రపుష్పం,తీర్ధప్రసాద వితరణ, కుంకుమార్చన ,మహామంగళహారతి, తదితరు కార్యక్రమాలు నిర్వహించారు. పూజ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అల్లే కుమార్, మాజీ చైర్మన్ లు పోతర్ల సుదర్శన్ యాదవ్, మునగాపాటి నవీన్, సుధీర్‌గౌడ్, శ్రీనివాస్,శంకర్, నవీన్,సురేష్ అన్నదానం అల్లే సుజాత సత్తయ్య,ఈఓ మురలీకృష్ణ, అర్చకులు వీరేశం, రాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలి

● ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్ పోస్టుల దగ్గర నిఘా పెంచాలి ● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 07): రైతులు ఇబ్బంది పడకుండా ఐకేపీ కేంద్రాల ద్వారా వానాకాలం పంట వరిధాన్యంను కొనుగోలు చేయాలని, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా సరిహద్దు చెక్ పోస్టుల దగ్గర నిఘా పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్ అధికారులకు ఆదేశించారు.సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో తన చాంబర్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ.... రైతుల నుంచి వచ్చే ధాన్యాన్ని ఐకేపీ 21, పిఏసిఎస్ 62,డి సి ఏం ఎస్ 22, ఎఫ్ పి ఓ 02 , మొత్తం ఐ కేపి 107 కేంద్రాల ద్వారా 100 శాతం వరిధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. ధాన్యం సేకరణకు అవసరమైన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, జిల్లాలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ప్రణాళికతో సజావుగా ధాన్యం కొనుగోళ్లు జరగాలని ఆదేశించారు. జిల్లాలో ఒక లక్ష 30 వేల ఎకరాలలో వరి పంట సాగైనందున, లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నదని, గత యాసంగిలో ఏర్పాటు చేసినట్లుగానే ఐ.కె.పి ద్వారా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మొత్తం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం గ్రేడ్–ఏ రకం ధాన్యం క్వింటాల్ కు రూ. 2320, సాధారణ రకంనకు రూ. 2300 లు సన్న రకం ధాన్యాన్ని కి అదనంగా 500 మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమయంత్రాలు, ప్యాడి క్లీనర్లు , కాంటాలు, టార్పలిన్లు, గన్ని సంచులు వెంటనే కొనుగోలు కేంద్రాలకు పంపాలని సూచించారు. వ్యవసాయ అధికారుల వద్ద ఉన్న వరి కోతల వివరాల ఆధారంగా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ సమావేశం లో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, సివిల్ సప్లై అధికారి మోహన్ బాబు, డి ఎం విజయ లక్ష్మి, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి ,మార్కెటింగ్ అధికారి సారంగా పాణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ మోడల్ స్కూల్ విద్యార్థికి బెంగళూరులో ఇంజనీర్ ఉద్యోగం

● బెంగళూరులో వీఎల్ఎస్ఐ డొమైన్ క్వాల్ కూం క్లయింట్‌లో అనలాగ్ లేఅవుట్ ఇంజనీర్‌గా ఉద్యోగం ● పరిగి నియోజక వర్గం దోమ మండలం ఐనాపూర్ గ్రామానికి చెందిన పిట్ల సాయి వంశీ ●సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పరిగి మాజీ జడ్పీటీసీ సభ్యులు చంద్రయ్య

పరిగి మేజర్ న్యూస్ (అక్టోబర్ 07): వికారాబాద్ జిల్లా పరిగి నియోజక వర్గం దోమ మండలం ఐనాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ దివంగత పిట్ల నర్సింలు కొడుకు పిట్ల సాయివంశీకి బెంగళూరులో వీఎల్ఎస్ఐ డొమైన్ క్వాల్ క్లయింట్ లో అనలాగ్ లేఅవుట్ ఇంజనీర్ గా ఉద్యోగం సాధించారు. సోమవారం పరిగి పట్టణంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు చంద్రయ్య ఆయన నివాసంలో ఇంజనీర్ ఉద్యోగం సాధించిన సాయి వంశీను పూల మాల శాలువా తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంజనీర్ ఉద్యోగం సాధించిన సాయి వంశీ మాట్లాడుతూ.... తన తండ్రి 2011 సంవత్సరంలో బ్రెయిన్ ట్యూమర్ తో చనిపోయా రని, తండ్రి మరణానంతరం నా చదువుకు భారం కాకుండా మాజీ జడ్పీటీసీ సభ్యులు చంద్రయ్య సార్ చొరవతో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌లో చేర్పించడంతో 6వ తరగతి నుండి ఇంటర్మీడియరట్ వరకు ఉచితంగా విద్యను అభసించడం జరిగిందన్నారు. ఆ చదువే ఇప్పుడు నాకు ఇంజనీర్ కావడానికి ముఖ్య కారణం అన్నారు. ఎన్టీఆర్ మోడల్ స్కూల్ లో సీటు కోసం కృషి చేసిన చంద్రయ్య సార్ గారికి ప్రత్యేక



సాయి వంశీను సన్మానిస్తున్న
పరిగి మాజీ జడ్పీటీసీ సభ్యులు చంద్రయ్య

ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా ఎపి ముఖ్యమంత్రి చంద్ర బాబు గారికి కూడా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి వంశీ తల్లి సుజాత పాల్గొన్నారు.

# రోడ్డు కట్టింగ్‌లో పక్షపాతం సరికాదు

● విలువైన భూములు స్థల యజమానులకు అన్యాయం చేయొద్దు ● ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన నాగారం మున్సిపల్ వాసులు




ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న నాగారంవాసులు.

కీసర,మేజర్‌న్యూస్: రోడ్డు విస్తరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపుడుతున్న పనుల మార్కింగ్ విషయంలో అధికారులు పక్షపాత ధోరణి అవలంభిస్తున్నట్లు నాగారం మున్సిపల్ వాసులు కొందరు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రాంపల్లి నుండి ఘట్కేసర్ వరకు చేపట్టనున్న రోడ్డు వెడల్పు పనుల మార్కింగ్ ఒక్కవైపుకు ఎక్కువ భాగంను కట్టింగ్‌తో భవన నిర్మాణదారులకు అన్యాయం జరుగుతుం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 210కోట్లతో రోడ్డు వేడల్పు పనులకు శ్రీకారం చుట్టిం దని కాగా నాగారం నుండి యనంపేట మీదుగా ఘట్కేసర్ వరకు 8కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా అధికారులు రోడ్డు కు ఒక వైపు ఎక్కువగా ,మరోవైపు తక్కువగా మార్కింగ్ చేస్తున్నారని అధికారులకు వివరించారు. రోడ్డు మధ్యలో నుండి ఇరువైపుల సమానంగా రోడ్డు వెడల్పు పనులు చేస్తే తమకేమీ అభ్యంతరం లేదన్నారు. అలా కాకుండా ఒక వైపు ఎక్కువు మార్కింగ్ చేస్తే పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని పలువురు హెచ్చరించారు.

# ప్రభుత్వాలు మారిన అధికారుల తీరు మారలే...

● మందిపాల్ గ్రామంలో దళితవాడలో నీటి కష్టాలు



చౌడాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 07): చౌడాపూర్ మండల పరిధిలోని మంది పల్ గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న బోరులో సర్వీస్ అయిపోయిన మోటర్లు, స్టాటర్లు, కేబుల్ వైర్లు వేస్తూ అడిగిన రోజు మాత్రమే మోటర్‌ను తూతూ మంత్రం గా నడిపించి బిల్ చేసుకుంటారు వెళ్తారు.ఆ మరుసటి రోజు మళ్ళీ నడవదు. ఎస్సీ కాలనీ యువకులు గ్రామపంచాయతీ కార్యదర్శిని మళ్లీ మోటార్ గురించి అడిగితే గ్రామపంచాయతీలో నిధులు లేవు అని గత రెండు నెలల నుంచి చెపూ ఉన్నది.మిషన్ భగీరథ నీరు సరిగ్గా అందకపోవడంతో నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామ యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పై అధికారులు స్పందించి కొత్త మోటారు స్టాటరు వేయించగలరని వేడుకుంటున్నా రు. ఇట్టి విషయం శ్రీను, శివ కుమార్, అశోక్,శివ,మహిళలు,పంచాయతీ కార్యదర్శి దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన పట్టించుకోడం లేదని కాలనీ వాసులు తెలిపారు.ఇట్టి విషయం పైన పై అధికారులు స్పందించి త్రాగు నీటి సమస్య పరిష్కారం చెయ్యాలని కాలనీవాసులు అధికారులను కోరారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు కొండంత అండ

● పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ద సుధాకర్ రెడ్డి





చెక్కులను అందజేస్తున్న పట్టణ అద్యక్షులు సుధాకర్ రెడ్డి

వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 07): కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రజలకు అండగా నిలుస్తున్నాయని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి అన్నారు. వికారాబాద్‌లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో మున్సిపల్ లోని వివిధ వార్డులకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మొత్తం 69 చెక్కుల గాను దాదాపు 70 లక్షల రూపాయలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... రానున్న దసరా పండుగ నేపథ్యంలో చెక్కులను ఆలస్యం చేయకూడదనే మంచి ఉద్దేశంతో చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ విజయదశమి పండుగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. అతి త్వరలో రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మి నారాయణ, నాయకులు రత్నా రెడ్డి, అనంత రెడ్డి, కౌన్సిలర్‌లు చందర్ నాయక్, వేణుగోపాల్ రెడ్డి, మరియు నాయకులు ముక్తర్ షరీఫ్ ,రెడ్యానాయక్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్ గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్





దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 07): దోమ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ శేఖరయ్య సతీమణి కీర్తిశేషులు జయమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శేషారెడ్డి,మాజీ సర్పంచ్ సత్యమ్మ నర్సింలు, నరసింహ చారి, దోమ మండల కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్, శ్రీకాంత్ రెడ్డి, పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, బంగ్లా యాదయ్య గౌడ్, మొగులయ్య గౌడ్, నీరటి శేఖర్, కృష్ణారెడ్డి, శివకుమార్ గౌడ్, పరశురాం రెడ్డి, రాము, నాగవర్ధన్, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్‌లో సీఎం చిత్రపటం ఏర్పాటు



బషీరాబాద్ మేజర్ (అక్టోబర్ 07):

బషీరాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, చిత్రపటం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో ఎంవిజయ్ కుమార్, ఎంపీ ఓ చారి, సూపరిడెంట్ విజయ్ కుమారి, సీనియర్ అసిస్టెంట్ షేర్ఖాన్, జూనియర్ అసిస్టెంట్ చెన్నయ్య,వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం

● త్వరలో తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి క్రీడాప్రాంగణాలు ● స్కేటింగ్ కాంపిటేషన్‌లో ముఖ్యఅతిథిగా దేప భాస్కర్ రెడ్డి.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 07):క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం లభిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు.అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక స్పోర్ట్స్ హబ్‌ను ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తుందని దేప భాస్కర్ రెడ్డి తెలిపారు. సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీ వెరిటేక్స్ డిస్ట్రిక్ వెంచర్‌లో 11వ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్కేటింగ్ కాంపిటేషన్స్ ను దేప భాస్కర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. స్కేటింగ్ కు ప్రపంచ స్థాయి గుర్తింపు ఉన్నా. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. క్రీడా ప్రమాణాలను యువతలో పెంపొందించి రాబోయే రోజుల్లో అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసే బాధ్యత నేటి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహాచారి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ గౌడ్ సహా స్కేటింగ్ కోచ్ లు యాదయ్య, శ్రీశైలం, శ్రీనివాస్, సత్యం, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.



# మంచినీటి సహాయకులకు ముగిసిన శిక్షణ



శిక్షణ పూర్తిచేసుకున్న మల్టీపర్పస్ వర్కర్లకు ధృవపత్రాలు అందజేస్తున్న అధికారులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 07): మాడ్గుల మండలంలోని 33 గ్రామపంచాయతీలకు చెందిన గ్రామీణ మంచినీటి సహకులు, మల్టీపర్పస్ వర్కర్లకు గత నాలుగురోజులుగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమం సోమవారం ముగిసింది. మిషన్‌భగీరథ ఏఇఇలు గాలి శ్రీనివాస్, సాయిధీరజ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో భాగంగా మిషన్‌భగీరథ పైప్‌లైన్ లీకేజీల మరమ్మత్తులు, క్లోరినేషన్, హ్యాండ్ పంప్ మరమ్మత్తు తదితరాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ముగింపు కార్యక్రమానికి మిషన్‌భగీరథ ఎగ్జిక్యూటి వ్ ఇంజనీర్ రాజేశ్వర్, ఎంపిడిఓ పద్మావతి, ఎంపిఓ వేజన్నలు హాజరై శిక్షణ పూర్తిచేసుకున్న మల్టీపర్పస్ వర్కర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఇ గణేష్‌రెడ్డి, పైప్‌లైన్ మెకానిక్ జగన్, ఆయా గ్రామపంచాయతిలకు చెందిన మల్టీపర్పస్ వర్కర్లు, మండల పరిషత్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయా నర్మదకు రావాల్సిన వేతన డబ్బులు 18న చెల్లిస్తాం

● ఏపిఎం పద్మారావు


వేతనం చెల్లించకుండా వేధిస్తున్న ఏపీఎం

బషీరాబాద్,మేజర్‌న్యూస్(అక్టోబర్05): బషీరాబాద్ మండల కేంద్రంలో మండల మహిళ సమైక్య నైబర్ హుడ్ సెంటర్ ఆయాగా నర్మద గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. మర్పల్లికి చెందిన నర్మద బషీరాబాద్‌లో నివాసం ఉంటూ అక్కడ ఆయాగా పనిచేస్తూ వచ్చిన వేతనం డబ్బులతో తన కుటుంబాన్ని పోషించుకుం టున్నారు.

గత నాలుగు నెలలుగా వేతనం నాకు రావాల్సి ఉండగా వేతనం వచ్చినప్పటికీ ఇంకా రాలేదని ఏపీఎం పద్మారావు బెదిరిస్తున్నాడని, నువ్వు అసలు పనే చేయలేదు,నీకు జీతం ఎలా ఇచ్చేదని, ఎక్కువగా మాట్లాడితే నైబర్ హుడ్ సెంటర్లో వస్తువులు పోయినవని నీ మీద కేసు పెడతానని బెదిరిస్తున్నట్లు బాధిత ఆయా నర్మద మీడియాకు తెలిపారు. అసలు నైబర్ హుడ్ సెంటర్‌లో ఎలాంటి వస్తువులు పోలేదని,నైబర్ హుడ్‌సెంటర్‌కు వచ్చిన గుడ్లు, బిస్కెట్లు,పాల డబ్బులను తానే వాడుకుంటున్నాడ ని,నాకు రావాల్సిన నాలుగు నెలల జీతం ... తీసుకున్నారని, ఇకనైనా నా నాలుగు నెలల జీతాన్ని ... అధికారులకు ఫిర్యాదు చేస్తానని ఆయా నర్మద తెలి... పనిచేయడం లేదుఃఏపిఎం పద్మారావుఇదే విషయ... వివరణ కోరగా ఆయా నర్మద మా దగ్గర పనిచేయడం ... ఇస్తామని తెలిపారు.

సూర్య ఎఫెక్ట్

బషీరాబాద్,మేజర్‌న్యూస్ (అక్టోబర్ 07): "వేతనం చెల్లించకుండా వేదిస్తున్న ఏపిఎం" అనే శీర్షికన ఆదివారం నేటి దిన పత్రిక "సూర్య"లో ప్రచురితమైన కథనానికి బషీరాబాద్ మండల ఏపిఎం పద్మారావు స్పంధించారు. ఈ సందర్భంగా



వివరణ ఇస్తున్న ఏపిఎం పద్మారావు.

ఆయన మాట్లాడుతూ....నైబర్ హుడ్ సెంటర్ ఆయాగా పనిచేసిన నర్మదకు రావాల్సిన వేతనాన్ని మహిళ సమాఖ్య సమావేశం ద్వారా తీర్మానం చేసి ఈ నెల 18వ తేదిన చెల్లిస్తామని తెలిపారు. నైబర్ హుడ్ సెంటర్‌లో ఆయాగా పనిచేసే సమయంలో నర్మద మూడు నెలల అయిపోయిన కూడా వేతనం గురించి అడగకుండా ఆయా ఉద్యోగం మానేసి ఆమె డెలివరీ కోసమని వెళ్లిన వేతనం చెల్లించామని ఆమె అడగకుండా వేతనం ఎలా చెల్లిస్తారు ఇప్పుడు మా దృష్టికి వచ్చింది మహిళ సమైక్య సమావేశం ద్వారా తీర్మానం ఆమోదం చేసిన తర్వాత నర్మద కూ రావాల్సిన వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు.తను చేసే నైబర్ హుడ్ కేంద్రంలో విధులు నిర్వహించే సీసీ సచిన్ సమస్య తన దృష్టికి తీసుకురాకపోవడం ఆలస్యానికి ప్రధాన కారణం అందుచేత ఆలస్యం జరిగి ఉండవచ్చునని ఆయన తెలిపారు.

# సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన రవినాయక్



మహేశ్వరం,మేజర్ న్యూస్ (అక్టోంబరు 07): తుక్కుగూడ మున్సిపాలిటీకి చెందిన ఈశ్వర్ అలియాస్ నాగేష్ కు సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కును సోమవారం కౌన్సిలరు రవినాయక్ అందజేశారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ... పేద కుటుంబాలకు ఏ ఆపద వచ్చిన మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లాగా వెంటనే స్పందిస్తారని అన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం



ఆసిఫ్‌ఖాన్‌ను సన్మానిస్తున్న మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 7): కొడంగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా కొడంగల్ పట్టణానికి చెందిన ఆసిఫ్‌ఖాన్‌ను నియమిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సోమవారం మైనారిటీ నాయకులు ఎస్ ఎం.గౌసన్, అబ్దుల్ హసన్ ఆధ్వర్యంలో ఆయనను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన ఆసిఫ్‌ఖాన్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయూబ్ ఖాన్, ఖాసీం అలీ, రఫీక్, ఇసాక్‌పాష, బాబా తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం సబ్సిడీ ప్రొసిడింగ్స్ అందజేత



దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 07)ః దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామములో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలో భాగంగా మహలక్షి పథకంలో భాగంగా మంజూరు అయిన 286 సబ్సిడీ ప్రొసీడింగ్స్ కాఫీ లు గ్రామస్తులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సొసైటీ డైరెక్టర్ యాదవ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతకుమార్ ,బొంపల్లి పెద్దలు అంతిరెడ్డి, మాజీ సర్పంచ్ కోళ్ల సురేష్, చంద్రశేఖర్, రాము, ఖాలీమ్, భాషేర్, ఇంతయాజ్, మల్లరెడ్డి, భాస్కర్, ప్రభు, రమేష్, హైమద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ సంబరాలు చేసుకుంటున్న మహిళలు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 07)ః కుల్కచర్ల మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ముఖ్య కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి పాటలతో ఆడిపాడారు. కోలాట నృత్యాలతో ఆకట్టుకున్నాయి. ఆయా గ్రామాల ఆధ్వర్యంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు. అనంతరం సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుపుచ్చుకున్నారు.



# అభివృద్ధి పనులపై సీడీఎంఏ కమిషనర్, జిల్లా కలెక్టర్ సమీక్ష

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 7): కొడంగల్ నియోజకవర్గానికి మంజూరైన అభివృద్ధి పనులపై కమిషనర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంచాలకులు వీపీ.గౌతమ్, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సమీక్షించారు. సోమవారం కొడంగల్ కడా కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా విస్తరణ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యలు, సమీకృత గురుకులాలు, డబుల్ బెడ్ రూం ఇళ్లు, పెద్ద చెరువు సందరీకరణ, లాహోటీ కాలనీలో పార్కు స్థలం తదితర వాటిని పరిశీలించారు. అభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా అధికారులు బాధ్యతయుతంగా పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



కడా కార్యాలయంలో అభివృద్ధి పనుల మ్యాప్‌ను పరిశీలిస్తున్న సీడీఎంఏ కమిషనర్ వీపీ.గౌతమ్



# స్థానిక సంస్థల ఎన్నికలకు సభ్యత్వ నమోదు కీలకం



**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్**

బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 07): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సభ్యత్వ నమోదు కీలకమని భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. ఆయన సభ్యత్వ నమోదుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సభ్యత్వ నమోదు చాలా కీలకమని ప్రజలు కాంగ్రెస్ మరియు బీ ఆర్ ఎస్ పార్టీలో నమ్మే పరిస్థితిలో లేరని ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ వైపే ఉన్నారని అన్ని వర్గాల నుండి సభ్యత్వాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేషన్ సభ్యత్వ నమోదు కన్వీనర్ నడికుడి యాదగిరి, రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సామ సంజీవరెడ్డి, రేసు నరసింహారెడ్డి, బెల్దే రాజు, కార్పొరేషన్ ఉపాధ్యక్షులు చిత్రం కందికంటి శ్రీనివాస్ గౌడ్, సాయి సంతోష్, సతీష్ ,నంద, బంగారు సాయి, చరిత్చంద్ర, మల్లేష్ ప్రవీణ్ గౌడ్ మహేందర్ శివ బిజెపి బి జె వై ఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాజాపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలి : సీపీఐ, సీపీఎం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: 'గాజా'పై ఇజ్రాయిల్ భీకర దాడులను వెంటనే ఆపాలని సీపీఐ రాష్ట్ర నాయకులు ఎన్. బాల మల్లేష్, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి డిమాండ్ చేశారు. వామపక్ష రాష్ట్ర కమిటీ లు ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం సీపీఎం, సీపీఐ మల్కాజిగిరి మండల పార్టీల ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తా లో యుద్ధానికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన చేశారు. సీపీఎం మల్కాజిగిరి మండల కార్యదర్శి కృపాసాగర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు ఎన్.బాల మల్లేష్ మాట్లాడుతూ.. 'గాజా' పట్టణం మీద ఇజ్రాయిల్ భీకర దాడులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్ కు సామ్రాజ్య వాద దేశం అమెరికా సపోర్ట్ చేయడం అత్యంత హేయమైన చర్య అని దుయ్య బట్టారు. గాజా పట్టణం, భూములను వశపర్చు కోవాలని ఇజ్రాయిల్ ఈ దాడులకు పూనుకున్నదని విమర్శించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి మాట్లాడుతూ..ఐక్య రాజ్య సమితి తీర్మానాన్ని సైతం లెక్క చేయకుండా అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, దేశాల మద్దతు తో విర్రవీగుతూ ఇజ్రాయిల్ పాలస్తీనా మీద అధునాతన యంత్రాలు ఉపయోగిస్తూ భీకర దాడులు చేస్తున్నదన్నారు. ఆసుపత్రులు, స్కూల్స్ మీద, సాధారణ ప్రజల నివాసాల మీద దాడులు చేస్తున్నదని, ఇప్పటికే 50 వేల మంది చనిపోయారని తెలిపారు. వీరిలో అత్యధికంగా మహిళలు, చిన్న పిల్లలు అధికం గా ఉన్నారని చెప్పారు. యుద్ధాలు ప్రజా మనుగడకు ప్రమాదకరంగా పరిణమించాయని, ఆర్థిక వెనుకబాటుతనం మరింత పెరగ టానికి కారణమవుతుందన్నారు. అందుకే ఇకనైనా యుద్ధానికి స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల క్రిష్ణమూర్తి, సీపీఎం మండల కార్యదర్శి కృపాసాగర్, సీపీఐ మండ ల సమితి కార్యదర్శి యాదయ్య గౌడ్, సీపీఎం మండల నాయకులు బంగారు నర్సింగ్ రావ్, విజయ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ.. యుద్ధం వద్దు.. మశాంతి కావాలి, యుద్ధం ఆపి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకురాలు మంగ, డివిజ న్ నాయకులు మురళీ మోహన్, నాగమణి, సరోజ, షాహిన్, సీపీఐ మండల సమితి నాయకులు నాగరాజు, క్రిష్ణ మూర్తి,యాదగిరి, రమణ, వెంకట్, అజీజ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# అలయ్ బలయ్‌తో ఐక్యత చాటిన పాఖాల గ్రామస్తులు

## • గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దాం • తీర్మానం చేసిన పాఖాల గ్రామస్తులు

హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో సోమవారం యు ఎస్ ఆర్ ఎస్ పి ఆధ్వర్యంలో నిర్వహించిన పాఖాల అలయ్ బలయ్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని చిన్ననాటి ముచ్చట్లను చర్చించుకున్నారు. ఈ గ్రామానికి చెందిన తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ చైర్మన్ జిలకర రవికుమార్ గ్రామానికి చెందిన నగరంలో స్థిరపడిన పలువురు ప్రముఖులు డాక్టర్ వి.విద్యాకుమార్, పి.సోమయ్య, బి.సుధాకర్, జి.ప్రకాష్, చిలుక ప్రసాద్, రూపాల నర్సయ్య, మాచారవు ఎల్లయ్య, జక్కు జీవరత్నం, తార, జి.లక్ష్మయ్య, స్వామిదాస్, నాగార్జున, చంద్రమౌళి తదితరులు మాట్లాడారు. పాఖాల గ్రామానికి 200 ఏళ్ల చరిత్ర ఉందని, నిజాం కాలం నుంచి కూడా ఈ గ్రామానికి ప్రత్యేకత ఉందన్నారు. పాఖాల గ్రామాన్ని అందరి భాగస్వామ్యంతో అభివృాఎద్ధి చేయడమే లక్ష్యంగా ఈ అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించామన్నారు.



విద్య వైద్యాన్ని అందరికి అందుబాటులోకి తీసుకువచ్చి గ్రామాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా నిలపాలన్నదే తమ లక్ష్యమన్నారు. గ్రామంలోని యువతను మంచి మార్గంలో నడిపించడానికి పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలను పూర్తిగా అభివృాఎద్ధి చేసి పూర్వవైభవం తీసుకువస్తామని, విద్యార్థుల సంఖ్యను పెంచుతామన్నారు.

# బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు అందుకున్న సర్వెల్ల సునీల్ వర్మ




కాప్రా,మేజర్ న్యూస్..సామాజిక సేవయే తన జీవిత ధ్యేయంగా పనిచేస్తూ ఎంతో మంది మన్ననలను పొందుతున్న ఈసీఐఎల్ కు చెందిన సర్వెల సునీల్ వర్మకు బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల క్షత్రియ సేవాసమితి సునీల్ వర్మకు బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డును ప్రదానం చేసి లక్ష రూపాయల రివార్డును ప్రకటించింది.ఈ మేరకు క్షత్రియ సేవా సమితి ప్రతినిధులు శ్రీహరి రాజు,మైనర్ రాజు,నాగరాజు,డాక్టర్ రఘు,డివిఎస్ రాజు,డాక్టర్ పివి రామచంద్రరాజులు ఆయనకు అవార్డును ప్రదానం చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సునీల్ వర్మ మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని,రానున్న రోజులలో తన సేవా కార్యక్రమాలను విస్తృాఎతం చేస్తానని అన్నారు.

# చేవెళ్ల ముద్దుబిడ్డ ఇంద్రన్న జ్ఞాపకాలు చిరస్మరణీయం

**మండల గౌడ సంఘం అధ్యక్షుడు అంజయ్య గౌడ్**




మొయినాబాద్ మేజర్ న్యూస్ : చేవెళ్ల ముద్దుబిడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హోం శాఖ మంత్రి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని ఆయన సేవలో చేవెళ్ల నియోజకవర్గం లో చిరస్మరణీయమని టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మండల గౌడ సంఘం అధ్యక్షుడు బసవపురం అంజయ్య గౌడ్ అన్నారు శుక్రవారం మాజీ హోం శాఖ మంత్రి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి 68వ జయంతి సందర్భంగా నక్కలపల్లి గ్రామంలో అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని నాయకులు గ్రామస్తులతో కలిసి ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం లో ఇంద్రారెడ్డి సేవలో మరువలేనివని ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన అభిమానులు ఇంకా ఉన్నారని అలాంటి నేత యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుత్తి బాలరాజు మాజీ ఎంపిటిసి సిహెచ్ సత్తయ్య జై సుదర్శన్ రెడ్డి కే నరసింహ గౌడ్ ఎం రాములు ఎం శ్రీకాంత్ మాసుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# జై మాతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా లక్ష పుష్పార్చన



గండిపేట్, మేజర్న్యూస్ (అక్టోబర్ 07) : అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని జై మాతాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమగిరినగర్ కాలనీలో ఆదివారం సాయంత్రం జై మాతాదీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో సామూహికంగా లలిత సహస్రనామ, కుంకుమార్చనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా లక్ష పుష్పార్చనలో పాల్గొనడం సంతోషంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో జై మాతాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు అంకం గోపాల్, అంతారం సుధాకర్, ముక్కగాల రోహిత్ రాజ్, భీమగోని అంకుష్గౌడ్, యోగేందర్, సాయిరాంగౌడ్, కౌశిక్, దాసరి రమేష్, మహంకాళి కన్నయ్య, సాయి తేజ, కల్యాణ్, మణిదీప్, రాహుల్, అమర్ సాయి, వంశీ, అభిలాష్గౌడ్, మనితేజ్, అనిరుధ్, విన్ను తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ మంచినీటి సహాయకులకు ముగిసిన శిక్షణా కార్యక్రమం





ఆమనగల్లు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 07): ఆమనగల్లు మండలం రాంనుంతల రైతువేదికలో గత నాలుగురోజులుగా ఆమనగల్లు, కడ్తాల్ మండలాల పరిధిలోని గ్రామీణ మంచినీటి సహాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం సోమవారం ముగిసింది. మిషన్ భగీరథ ఆమనగల్లు, కడ్తాల్ మండలాల ఏఇఇలు శరత్, సందీప్‌కుమార్, వాగ్ధేవీ, శ్రావ్యల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగింపు కార్యక్రమానికి మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేశ్వర్, డి.ఇ.ఇ రామకృష్ణ, ఆమనగల్లు ఎంపిడిఓ కుసుమమాధురిలు హాజరై శిఓణ పూర్తిచేసుకున్న గ్రామీణ మంచినీటి సహాయకులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణ పొందిన మంచినీటి సహాయకులంతా గ్రామాలలో ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండ పనిచేయాలని సూచించారు. ఏవైనా సమస్యలుంటే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఏటిఓ కిరణ్‌కుమార్, ఆయా మండలాలకు చెందిన మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా ఎం సుజాత బాధ్యతల స్వీకరణ

★ ఎంపిడివో బాలశంకర్



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 07) : మండల ప్రత్యేక అధికారిగా ఇబ్రహీంపట్నం ఏడీఏ ఎం సుజాత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం అయ్యారు. 2025-26 సంవత్సరంకు గానూ రూపొందించాల్సిన లేబర్ బడ్జెట్ , పనుల గుర్తింపు మరియు ఆమోదమునకు సంబంధించిన విషయములపై కన్వర్జెన్సీ మీటింగ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలశంకర్, ఎంపీవో ఉమారాణి, పంచాయతీ రాజ్ ఏఈ మల్లారెడ్డి, మిషన్ భగీరథ ఏఈ పావని, ఏపీవో వీరాంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు, సెర్ప్ సిబ్బంది, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగుతున్న దేవీశరన్నవరాత్రోత్సవాలు

★మార్కండేయ ఆలయ ప్రాంగణంలోని దుర్గామాత ఉత్సవమండపంలో పూజలు నిర్వహించిన ఎంపిడిఓ కుసుమమాధూరి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 07): విజయదశిమి పర్వదిన నేపథ్యంలో తొమ్మిదిరోజుల పాటు నిర్వహించే దేవీశరన్నవరాత్రోత్సవాలు ఆమనగల్లు పట్టణంలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా స్థానిక మార్కండేయ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవమండపాన్ని సోమవారం ఎంపిడిఓ కుసుమమాధూరి సందర్శించారు. ఈ సందర్భంగా మహాచండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాతకు ఉత్సవకమిటి సభ్యులు, భక్తులతో కలిసి ఎంపిడిఓ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవకమిటి ఆధ్వర్యంలో ఎంపిడిఓ కుసుమమాధూరికి శాలువాలతో సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి, పద్మశాలీ సంఘం నాయకులు ఎంగిలి బాలకృష్ణ, ఎంగలి రమేష్, యాదగిరి, గాజుల శ్రీను, అప్పం శీను, ఎంగలి రమేష్, రవి, చెరుకు రవి, ఏలె నిరంజన్, మహిళా సభ్యులు అలివేలు, శ్రీలత, ఎంగలి రమ్యశ్రీ ,లీలావతి, పెంటమ్మ, సుజాత, స్వాతి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.


## దుర్గామాత చల్లని చూపు అందరిపై ఉండాలి

దుర్గామాత పూజలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 07):దుర్గామాత చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి. దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం,జల్ పల్లి మున్సిపాలిటీ,శ్రీరామ కాలనీ శివాలయంలో ప్రతిష్టించిన కనకదుర్గ అమ్మవారిని సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు భాస్కర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ. దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్న రవికుమార్, 16వ వార్డు కౌన్సిలర్ బుడుమల యాదగిరి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి వెంకటేష్ గౌడ్, కందుకూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కబడ్డీ చైర్మన్‌గా మద్ది కరుణాకర్‌రెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోంబరు 07): మహే శ్వరం మండలంలోని తుమ్మలూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మద్ది కరుణాకర్‌రెడ్డి రంగారెడ్డి జిల్లా కబడ్డీ సంఘం చైర్మన్‌గా రెండవ సారి ఎన్నికయ్యారు.ఆదివారం సరూర్‌నగర్ జ్యోతి క్లబ్‌లో జిల్లా కబడ్డీ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నాట్లు కరుణకర్‌రెడ్డి తెలిపారు.సిఈవోగా కె జగదీశ్వర్ యాదవ్, అధ్యక్షులుగా రవికుమార్,ఉపాధ్యాక్షులుగా ఎస్ వెంకటేష్‌గౌడ్, ప్రధానకార్యదర్శిగా పి సుధాకర్ రెడ్డి, కోశాధికారి గా ఎం రాజు, సంయుక్త కార్యదర్శులుగా చంద్రమోహన్‌గౌడ్, లింగం గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ... క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ముందు నడిపిస్తామని , గ్రామాల్లో ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జిలా, రాష్ట్ర ,జాతీయ స్థాయిలో రాణించేల కృషి చేస్తామని అన్నారు.

## హైదరాబాద్ జాంద్ర సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 07) : మన సంస్కృతి, సంప్రదాయాలను భావి తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. హైదరాబాద్ జాంద్ర సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని దాండియా, బతుకమ్మ ఉత్సవాలు గడిగే శ్రీనివాస్, టంకశాల రాఘవేందర్, దేవరకొండ విశ్వనాథ్, అచ్చు గుట్ట నిఖిల్, డాక్టర్ ఆవుల అనిల్ కుమార్, దేవరకొండ మల్లేశంల ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ ఉత్సవాల్లో మహిళలతో కలిసి పాల్గొనడం సంతోషంగా ఉందని వివరించారు. బతుకమ్మ ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్లు, కార్పోరేషన్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ దేవాలయం నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న చిలుక మధుసూదన్ రెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్, (అక్టోబర్ 07): అనాజ్ పూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆద్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ దేవాలయం నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో సోమవారం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారి గుడి నిర్మాణంలో తన వంతు కృషి చేస్తానని అన్నారు.అనంతరం ముదిరాజ్ సంఘం సభ్యులు చిలుక మధుసూదన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం


★ చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోంబరు07): తుక్కుగూడ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం తమ వంతు కృషి చేస్తామని చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌తో కలిసి కార్మికులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కార్మికులకు తాము అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకట్ రాం,కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్,బాకి విలాస్,సప్పిడి లావణ్య రాజు,జపాల భావన సుధాకర్,రాజమోని రాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ అడిగిన వారు.... లిఫ్ట్ ఇచ్చినవారు ఇద్దరు మృతి

★ మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం





బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 07):లిఫ్ట్ అడిగిన వారు లిఫ్ట్ ఇచ్చినవారు ఇద్దరు మృతి చెందిన ఘటన మీర్పేట్ పరిధిలో చోటుచేసుకుంది. ఫిర్యాదు మేరకు ఇన్స్పెక్టర్ కె నాగరాజు వెల్లడించిన... వివరాల్లోనికి వెళ్తే అన్నోజు శ్రవణ్ కుమార్ చారి తండ్రి శంకరయ్య ( 40) నందనవనంలో కిరాయికి ఉంటూ గత సంవత్సరం నుండి తీగల కృష్ణారెడ్డి కాలేజీలో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నారు. రోజు మాదిరిగానే ఆరవ తేదీ నాడు సాయంత్రం 6 గంటలకు డ్యూటీ కి వెళ్లి మరుసటి రోజు అనగా ఏడవ తేదీ ఉదయం ఏడు గంటల వరకు డ్యూటీ చేసుకుని డ్యూటీ ముగిసిన అనంతరం ఇంటికి వెళ్లడానికి 7:30 గంటల సమయంలో షేక్ మదీనా భాష అనే వ్యక్తిని లిఫ్టు అడిగి అతని బైక్ ఇద్దరు నందనవనం వైపు వస్తుండగా వెనకనుంచి లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా అతివేగంగా నడుపుతూ వారి ఇద్దరినీ ఢీకొట్టాడు. ఈ సందర్భంగా వారిద్దరూ అక్కడికక్కడే మృతిచెందగా విషయం తెలుసుకున్న మీర్పేట్ పోలీసులు వారిద్దరి మృతదేహాలను ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. శ్రవణ్ కుమార్ భార్య, అన్నొజు రాదా ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కీసర నాగరాజు సీఐ తెలిపారు.